విద్యుత్‌శాఖ విజయోత్సవ సభ

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట బీచ్ ఫెస్టివల్ నిర్వహణలో విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది నిర్విరామంగా కృషి చేసి ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించి నందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది కలిసి గురువారం బారువ బీచ్‌లోనే విజయోత్సవ సభ (సక్సెస్ మీట్) నిర్వహించారు. పలాస డివిజనల్ ఇంజనీర్ జి.యఘ్నేశ్వరరావు, డిప్యూటీ డివిజనల్ ఇంజనీర్ ఎం.రవికుమార్ ఆధ్వర్యంలో సోంపేట సబ్‌డివిజన్ సిబ్బందిని అబినందించారు. సిబ్బందికి ప్రశంసాపత్రాలు, మెమోంటోలు అందజేశారు. ఇటువంటి భారీ కార్య క్రమాల్లో కలసికట్టుగా పని చేసి విద్యుత్‌కు ఎక్కడా ఎటువంటి అవాంతరాలు లేకుండా సిబ్బంది, కృషి పట్టుదలను అధికారులు అభినందించారు. కార్యక్రమంలో సోంపేట ఏఈ జి.రామారావు, నియోజకవర్గంలోని మిగతా మండలాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీల బ్రతుకులను విధ్వంసం చేయడం అమానుషం : ప్రజా సంఘాల నాయకులు

విశాలాంధ్ర - పలాస : ఆదివాసీల బ్రతుకులను విధ్వంసం చేయడం అమానుషమని, దుర్మార్గపు చర్య అని పలు ప్రజా సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. గురువారం ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఆధ్వర్యంలో పలాస మండలం బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనంలో ఆపరేషన్ కగార్ ఆదివాసీలపై యుద్ధానికి వ్యతిరేకంగా పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పత్తిరి దానేష్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దానేష్ మాట్లాడుతూ మధ్య భారతంలో ఆదివాసీలకు స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా వీరోచితమైన పోరాటాలు నిర్వహించిన చరిత్ర కలిగి ఉన్న ఆదివాసీలపై నేడు భారత ప్రభుత్వం యుద్ధాన్ని ప్రకటించడం వాళ్ల బ్రతుకులను విధ్వంసం చేస్తూ 14 నెలల్లో సుమారు 450 మంది ఆదివాసీలను అమానుషంగా హత్య చేయుటం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు తాండ్ర ప్రకాష్, వంకల మాధవరావు, కుసుమలు మాట్లాడుతూ బీజేపీ తీసుకున్న నిర్ణయాలను ఆపరేషన్ కగార్ మూలంగా బస్తార్ లోని ఆదివాసులను హత్యలు చేయటం ఎన్ కౌంటర్ లు చేయటం హేయమైన చర్యగా అభివర్ణించారు.అలాగే సిపిఐఎం జిల్లా నాయకులు మోహన్ రావు మాట్లాడుతూ నేడు దేశంలో మతోన్మాద పార్టీలైన బిజెపి దానికి నాయకత్వం వహిస్తున్న మోడీ, అమిత్ షా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని బస్తర్ ఆదివాసీలపై జరుగుతున్న దమన కాండను ఖండిస్తూ ఆపరేషన్ కగార్ వెంటనే ప్రభుత్వాలు వెనుక తీసుకోవాలని సైనిక బలగాలను వెనక్కి తెచ్చి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సిపిఐ పలాస నియోజకవర్గ కన్వీనర్ చాపర వేణుగోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని మధ్య భారతంలో శాంతియుత వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని, సైనిక బలగాలను వెనుక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు కుత్తుం దుష్యంత్, మద్దిల రామారావు, సిపిఐ ఎంఎల్ జనశక్తి కోనేరు రమేష్, సిపిఐఎంఎల్ మహదేవ్ ముఖర్జీ నాయకత్వం దున్న గోవిందరావులు మాట్లాడుతూ మధ్య భారతంలో జరుగుతున్న హింసకాండను భారత ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని పారా మిలటరీ బలగాలను కేంద్ర ప్రభుత్వం వెనుక్కు తీసుకోవాలని శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం చొరవచూపి చర్చలు జరిగేటట్టు చూడాలని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నుండి డి టి ఎఫ్ గౌరవ అధ్యక్షులు కోత ధర్మారావు దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం జిల్లా నాయకులు వీరాస్వామి వెంకట్రావు అమరుల బంధుమిత్రుల సంఘం జిల్లా నాయకులు కోదండరాం ప్రగత శీల కార్మిక సమైక్య జిల్లా అధ్యక్షులు మద్దెల ధర్మారావులు మాట్లాడుతూ ఆదివాసీలపై బూటకపు ఎన్ కౌంటర్ లు, దాడులు ఆపాలని ఆదివాసి స్త్రీలపై అత్యాచారాలు ఆపాలని మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రజా కళామండలి కళాకారులు ఆదివాసి బ్రతుకుల జీవితాలను విధ్వంసాలను పాట రూపంలో కూర్చి ఆలపించారు.అలాగే ఎంఎంఎస్ జిల్లా బాధ్యులు గీతారాణి కరుణాకర్ మాస్టారు రచయిత విజయ్ ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షులు వాసుదేవరావు మాట్లాడుతూ తక్షణమే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి శక్తులు చేసి యుద్ధాన్ని ఆపాలని ఆదివాసీలపై సైనిక దాడులు ఆపాలని అన్నారు. కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు ప్రభాకర్ మాట్లాడుతూ వందలాది మంది ఆదివాసులను చంపటం భారత ప్రభుత్వానికి తగదని ఇది అన్యాయమని ఆవేదన చేశారు. అనంతరం సమావేశంలో మావోయిస్టులు ఆదివాసీలతో కేంద్ర ప్రభుత్వం వెంటనే శాంతి చర్చలు జరిపి యుద్ధాన్ని, ఎన్ కౌంటర్ లను ఆపాలి. సైనిక బలగాలను బస్తార్ ప్రాంతం నుండి వెనక్కు పంపాలి. ఎన్ కౌంటర్ల పరంపర వెంటనే ఆపి శాంతియుత వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి వంటి తీర్మాణాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశంలో ప్రజా సంఘాల కార్యకర్తలు వైకుంఠరావు సోమనాథం గణపతి దానయ్య మురళి పోలారావు. మాస్టారు గేదెలదీప్ లక్ష్మణ్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన పెద్ద కరగాం 'శ్మశానవాటిక' పనులు

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలోని కరగాం పం చాయితీ పెద్ద కరగాం గ్రామంలో గురు వారం శ్మశాన వాటిక పనులు ప్రారంభ మైనాయి. పంచాయితీ సర్పంచ్, పంగ బావాజీ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పనుల్లో గ్రామం శివారు నుండి 10అడుగుల వెడల్పు, 1000 అడుగుల పొడవు గల పొలం గట్లను ప్రొక్లెయినర్‌తో చదును చేసి, రహదారిగా మార్చారు. ఈ సందర్భంగా కరగాం పంచాయితీ సర్పంచ్, బావాజీనాయుడు విశాలాంధ్రతో మాట్లాడుతూ గత పంచాయితీ ఎన్నికల ముందు పెద్ద కరగాం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు శ్మశానవాటిక నిర్మాణం కోసం పెద్ద కరగాం, కరగాం రైతుల వద్ద నుండి భూమిని కొనుగోలు చేసి, మట్టి రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి దృష్టిలో పెట్టామని, త్వరలోనే సిమ్మెంటు రహదారి నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో కరగాం పంచాయితీ వైస్ సర్పంచ్, తోట శ్రీనివాసరావు, గ్రామస్థులు, తోట తవిట నాయుడు, ఆదంగి శంకరరావు, తోట రాంబాబు, తోట మురళీకృష్ణ, తోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్విమింగ్‌లో శిక్షణ తీసుకుంటున్న చిన్నారులు

విశాలాంధ్ర - నరసన్నపేట : గతంలో పాఠశాల విద్యార్థులకు వేసవి శెలవులిస్తే..చిన్నారి విద్యార్థులు సినిమాలకు, షికారులకు వెళ్ళేవారు. కాని నేడు వేసవి శెలవుల్లో చిన్నారులు పలు క్రీడల్లో పాల్గొని, శిక్షణ పొందేందుకు ముందకు వస్తున్నారు. దీనిలో భాగంగా పట్టణంలో మేఘన హెూటల్ ప్రాంగణంలో నిర్మాణం చేసిన స్విమింగ్ ఫూల్‌లో చిన్నారులు శిక్షణ పొంది, శెలవులను ఆహ్లాదకరంగా సద్వినియోగం చేసు కుంటు న్నారు. ఈ విషయమై స్విమ్మింగ్‌లో శిక్షణ ఇస్తున్న కోచ్, అల్లు అనిల్‌కుమార్ విశాలాంధ్రతో మాట్లా డుతూ గత ఏప్రెల్ 27వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకూ చిన్నారులకు ఈతలో శిక్షణ ఇస్తు న్నామని తెలిపారు. ఉదయం, సాయంత్రం పూట ఈ కార్యక్రమంలో సుమారు 26మంది శిక్షణ పొందుతున్నారన్నారు. శిక్షణ పొందే చిన్నారి విద్యార్థులు భవిష్యత్తులో మండల, జిల్లా, రాష్ట్ర, అంతరాష్ట్ర స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొంటారని అనిల్‌కుమార్ తెలిపారు.

శ్రీకాకుళంపై టెక్కలి జట్టు సునాయాస విజయం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస కళాశాల మైదానంలో ఎమ్మెల్యే కప్ 2025 టి20 క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా గురువారం జరిగిన మ్యాచ్ లో శ్రీకాకుళం జట్టుపై టెక్కలి జట్టు సునయాస విజయాన్ని అందుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొన్న శ్రీకాకుళం జట్టు నిర్ణీత 20 ఓవర్లు పూర్తిగా ఆడలేక పోయారు. 12.2 ఓవర్లలో 66 రన్లు చేసి ఆల్ అవుట్ అయ్యారు. రెండవసారి బ్యాటింగ్ ప్రారంభించిన టెక్కలి జట్టు 6.2 ఓవర్లలో 67 పరుగులు చేసి సునాయాస విజయం చేజిక్కించుకున్నారు. సిఎంసిసి ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్ ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. విజేతలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాములు చే తుల మీదుగా అభినందనలు తెలిపారు. అలాగే ఆట ప్రారంభానికి ముందు ఆటగాళ్లతో నిర్వాహకులు ఆపరేషన్ సింధూర కు మద్దతు పలికి జైహింద్ అంటూ నినాదాలు చేశారు. పహల్గా మా దాడికి ప్రతీకర చర్య ఆపరేషన్ సింధూరం ప్రధాని మోడీ నిర్వహించటం దేశం గర్వించదగ్గ చర్యని క్రీడాకారులు అభిప్రాయం వ్యక్తం చేశారు అందుకు మద్దతుగా జాతీయ జెండాను ప్రదర్శిస్తూ జై హింద్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు లోకల్ బాయ్స్ పాల్గొన్నారు.

తలసీమియా బాధితుల కోసం రెడ్‌క్రాస్ రక్త మార్పిడి కేంద్రం

ఆన్‌లైన్‌లో ప్రారంభించిన గవర్నర్ అబ్దుల్ నజీర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రపంచ రెడ్‌క్రాస్, ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని బాధితుల కోసం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ ఏర్పాటు చేసిన రక్తమార్పిడి కేంద్రాన్ని రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర రెడ్‌క్రాస్ అధ్యక్షుడు అబ్దుల్ నజీర్ ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్‌క్రాస్ అధ్యక్షుడు స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ తలసేమియా బాధితుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా రెడ్‌క్రాస్ శాఖ చేపట్టిన సేవా కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తలసేమియా బాధితుల కోసం రక్తమార్పిడి కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మెరుగైన వైద్య సేవలందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, వారి కోసం ఈ కేంద్రాలు తోడ్పడతాయని చెప్పారు. యువత పర్యావరణ పరిరక్షణలోనూ చురుకుగా పాల్గొనాలన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు మాట్లాడుతూ ప్రతి బుధవారం తలసేమియా బాధిత పిల్లలకు రక్తమార్పిడి జరుగుతుందని, అవసరమైన వైద్య పరీక్షలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. రాను పోను రవాణా ఖర్చులు, పౌష్టికాహారం కూడా అందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా మొత్తం ఆరుగురికి రక్త మార్పిడి చేయగా, శివాని గ్రూప్ ఆఫ్ కాలేజెస్‌కి చెందిన 30 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. బాధితులకు పౌష్టికాహార కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ డి. పృథ్వీ రాజ్ కుమార్, ఆర్డీవో సాయి ప్రత్యూష , జిల్లా అగ్నిమాపకాధికారి మోహన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అనిత, డ్రగ్స్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్, రెడ్‌క్రాస్ కార్యదర్శి బి. మల్లేశ్వర రావు, వైస్ చైర్మన్ డాక్టర్ కె. సుధీర్, ట్రెజరర్ కనుగుల దుర్గా శ్రీనివాస్, నిక్కప్పన్న, చిన్మయి రావు, పి. శ్రీకాంత్, ఎం. కళ్యాణ్ చక్రవర్తి, కేకేవి పురుషోత్తమరావు, నూక సన్యాసిరావు, రాజేంద్ర కర్ణాలు, చైతన్య, ఇతర అధికారులు, రెడ్‌క్రాస్ సిబ్బంది, తలసీమియా బాధితుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పహల్గామ్ దాడి బాధితులకు ఆపరేషన్ సింధూర్ అంకితం

స్టార్ వాకర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గేదెల ఇందిర ప్రసాద్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : పహల్గాం ఉగ్రదాడికి ఏ క్షణానైనా భారత్ ప్రతీకారం తీర్చుకుంటుందని అందరూ ఎదురుచూస్తున్న తరుణంలో బుధవారం తెల్లవారుజామున పాకిస్థాన్, పీవోకేలలో ఉగ్రవాద స్థావరాలపై క్షిపణులతో విరుచుకు పడ్డాయనీ స్టార్ వాకర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గేదెల ఇందిర ప్రసాద్ అన్నారు. గురువారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో జై భారత్, జై జవాన్, జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాంలో పైశాచిక ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్ దేశంలో పురుడు పోసుకుని వేళ్లూనుకున్న ఉగ్రవాద సంస్థలను కూకటివేళ్లతో సహా పెకిలించేందుకు భారత్ కంకణం కట్టుకుందన్నారు. అదును చూసి బుధవారం తెల్లవారుజామున 1.15 నుంచి 1.30 గంటల మధ్య భారత సైన్యం 'ఆపరేషన్ సింధూర్ నిర్వహించిందన్నారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని తొమ్మిది కీలక ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత త్రివిధ దళాలు క్షిపణులతో విరుచుకుపడ్డాయని, అత్యంత కచ్చితత్వం, పక్కా ప్రణాళికతో పౌరులకు హాని కలగకుండా 9 ఉగ్ర స్థావరాలను భారత సాయుధ దళాలు మట్టుబెట్టాయని చెప్పారు. పహల్గామ్ దాడిలో చనిపోయిన ప్రతి ఒక్కరికి ఆపరేషన్ సింధూర్ అంకితం చేయడం భారత్ దేశానికి గర్వకారణం అన్నారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో పాకిస్థాన్ కి ఘాటైన సమాధానం ఇచ్చారని అభిప్రాయం వ్యక్తం చేశారు.. భారత దేశం ఎంతో శాంతి, అహింస కలిగిన దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో స్టార్ మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు గేదెల లక్ష్మి, స్టార్ వాకర్స్ ప్రతినిధులు గుప్తా, బీవీ రవిశంకర్, బొడ్డేపల్లి ప్రసాద్,గుడ్ల జగ్గారావు, డాక్టర్ జీ ఎన్ రావు, మల్లిబాబు, మోహన్, ఉమా, సంతోష్, గీత, జ్యోతి, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురంలో స్వర్గీ య మాజీ ఎమ్మెల్యే కిల్లి అప్పలనాయుడు మెమోరి యల్ క్రికెట్ టోర్నమెంట్ ను గురువారం ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకా రుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు వేసవి సెలవుల్లో ఇటు వంటి పోటీలను నిర్వహించడంపై నిర్వాహకులను అబి నందించారు. యువతకు క్రీడలపై ఆసక్తి పెరగా లన్నారు. మాజీ ఎమ్మెల్యే పేరుతో ఈ పోటీలను నిర్వహించడం ఎంతో సంతోష కరమన్నారు. స్వర్గీయ కిల్లి అప్పలనాయుడు జిల్లాకు ఎనలేని సేవలు అందజే శారని గుర్తు చేశారు. బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరే కంగా ఉద్యమాలు చేపట్టి స్వాతంత్ర సమరయోధులుగా గుర్తింపు పొందారన్నారు. అలాంటి మహానుభా వుని పేరుతో క్రీడా పోటీలు నిర్వహించడం అభినంద నీయమన్నారు. క్రికెట్ పోటీలో గెలుపు ఓటములు సమానంగా భావించాలని సూచించారు. యువత క్రీడల పై దృష్టి సారించి భవిష్యత్తులో ఉద్యోగాలు సాధించేందుకు ఆస్కారం కలుగుతుందన్నారు. గ్రామీణ స్థాయిలో అనుభవమైన క్రీడాకారుల ఉన్నారని అటువంటి క్రీడాకారులను గుర్తించేందుకు ఇటువంటి పోటీలు నిర్వహించడం వారి క్రీడా స్ఫూర్తిని వెలికి తీసేందుకు ఆస్కారం కలుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, టిడిపి నాయకులు కిల్లి సిద్ధార్థ, కిల్లి లక్ష్మణరావు, క్రికెట్ నిర్వాహకులు కిల్లి చిట్టి తదితరులు పాల్గొన్నారు.

చల్లవాని పేటలో దామోదర్ సంజీవయ్య వర్ధంతి

విశాలాంధ్ర - జలుమూరు : దామోదరం సంజీవయ్య వర్ధంతి గురువారం జలుమూరు మండలం చల్లవాపేటలో ఘనంగా జరిగింది. నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మామిడి సత్యనారాయణ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. మొట్టమొదట దళిత ముఖ్యమంత్రి ఇటువంటి అద్భుతాలు కాంగ్రెస్ పార్టీలోనే జరుగుతాయని, కాంగ్రెస్ పార్టీలో అందరికీ అన్ని పదవులు దక్కుతూ సమసమాజ స్థాపన కాంగ్రెస్ వల్లే సాధ్యమవుతుందని అన్నారు. జలుమూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండా కేశవరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి బేరి వెంకటరమణ, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే ధ్యేయంగా కృషి చేస్తా

కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర - మెలియాపుట్టి : రాష్ట్రంలో పాతపట్నం నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడి ఉందని, ఈ పాతపట్నం నియోజకవర్గన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ముందుకు తీసుకుని వెళ్లడమే ధ్యేయంగా తన వంతు కృషి చేయడం జరుగుతుందని కేంద్ర పౌరవిమానయానశాఖ మాత్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు అన్నారు. మెలియాపుట్టి మండల కేంద్రంలో 63 ఎకరాలలో (17 ఎకరాల విస్తీర్ణములో) 6.28 కోట్ల రూపాయలతో నిర్మాణం కానున్న ఎంఎస్‌ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి సంబంధించి గురువారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన గిరిజన ప్రాంతమైన మెలియాపుట్టి మండల కేంద్రంలో ఎంఎస్ఎం ఈ ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించే దశగా పెట్టుబడులను కల్పించి ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో పారిశ్రామిక ఆభివృద్ధికి బాటలు వేస్తూ చిన్న పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో మొదటి దశలో పలాస, పాతపట్నం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు నాంది పలికిందన్నారు. దీంట్లో భాగంగానే మెళియాపుట్టిలో ఎంఎస్‌ఎంఈ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పార్క్ లు ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలకు ఉపాధి అవకాశాలు ఉంటాయని, ఇతర ప్రాంతాలకు వెళ్లే వలసలు నివారించుకోవచ్చన్నారు. పార్క్ కు కేటాయించిన స్థలంలో మౌలిక సదుపాయాలతో పాటు రానున్న కాలములో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు తరలిరావాలని పిలువునిస్తూనే అందరు తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఇండస్ట్రియల్ పార్క్ నుండి మూలపేట పోర్టు వరకు రోడ్డు అనుసంధానం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతకుముందు టీజీ రోడ్డు నుండి గంగన్నపేట సంతలక్ష్మిపురం వరకు ప్రధానమంత్రి జన్మాన్ 2.65 కోట్ల రూపాయల నిధులతో రహదారి నిర్మాణం, నేలబొంతు రోడ్డు నుండి అనంతగిరి మీదుగా రింపి వరకు కోటి 90 లక్షల రూపాయలతో తారురోడ్డు నిర్మాణం, ఆల్ ఆంధ్ర రోడ్ నుండి కూర్మన్నపేట మీదుగా కొత్తపేట వరకు 90 లక్షల రూపాయలతో తారురోడ్డు నిర్మాణానికి సంబంధించి పలు శంకుస్థాపన కార్యక్రమలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూనే చాలా అంశాలను తెలియజేస్తూ ఎన్నికల ముందు ఇచ్చే హామీలు నెరవేర్చే కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల నిర్మాణం, విద్య, వైద్యం, పారిశ్రామికభివృద్ధి తదితర అన్ని రంగాలలో ముందుండేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తోపాటు స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, శ్రీకాకుళం జాయింట్ కలెక్టర్, టెక్కలి ఆర్డిఓ, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పించండి

మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు

విశాలాంధ్ర - పలాస : ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు అనే ఉద్దేశంతో ప్రభుత్వం మనమిత్ర యాప్‌ను ప్రవేశపెట్టారని దీనిపై ప్రజలకు అవగాహన కల్పిం చాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. గురువారం పలాస-కాశీబుగ్గ పుర పాలక సంఘం కార్యాల యంలో అన్ని సచి వాలయంల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ నడిపేన రామారావు మాట్లాడుతూ మన మిత్ర యాప్ ద్వారా ఇంటి నుండే ఫోన్ ద్వారా ప్రభుత్వ సేవలు అన్నిటిని పొందుటకు గాను ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. సచివాలయంల పరిధిలో గల ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు మనమిత్ర యాప్‌పై అవగాహన కల్పించవలసిందిగా కార్యదర్శులను సూచించారు. ఈ యాప్ ద్వారా ప్రభుత్వ సేవలు అనగా జనన మరణ సర్టిఫికెట్లు, ఆస్తిపన్ను చెల్లించుటకు, కొళాయి కనెక్షన్ తీసుకొనుటకు, రిజిస్ట్రేషన్లు చేయించు కొనుటకు, కుల ధృవీకరణ పత్రములు పొందుటకు ఇలా ప్రతి వ్యక్తికి అవసరమైన అన్ని సేవలు కూడా ఈ యాప్ ద్వారా ఇంటిలో నుండే సర్వీసులు పొందుటకు అవకాశం కలదని కమిషనర్ తెలిపారు.

దేశం గర్వించదగ్గ నేత దామోదరం సంజీవయ్య

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : దేశం గర్వించదగ్గ నేత దామోదరం సంజీవయ్య అని దామోదరం సంజీవయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డా.కంఠ వేణు ,ప్రధాన కార్యదర్శి తైక్వాండో శ్రీనులు పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానాయకుడు సంజీవయ్య అని కొనియాడారు. దామోదరం సంజీవయ్య మెమోరియ ట్రస్ట్ ఆద్వర్యంలో గురువారం సంజీవయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిర్ ఎదురుగా ఉన్న సంజీవయ్య పార్క్ లో ఆయన విగ్రహానికి డా.కంఠ వేణు, తైక్వాండో శ్రీనుల ఆద్వర్యంలో దళిత నాయకులు అంతా కలసి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. జోహార్ దామోదరం సంజీవయ్య అంటూ నినా దాలు చేసారు. ఈ సందర్భంగా దామోదరం సంజీవయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డా.కంఠ వేణు, ప్రధాన కార్యదర్శి తైక్వాండో శ్రీనులు మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించి ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన మహా నాయకుడు దామోదరం సంజీవయ్య అన్నారు. తన పనితీరు ద్వారా యావత్ భారత దేశంలో గుర్తింపు పొందారన్నారు. నిరాడంబర నేతగా, నిస్వార్థంగా సేవలు అందజేసిన నాయకుడుగా దామోదరం సంజీవయ్య ఎంతో పేరు ప్రఖ్యాతులను సంపాదించుకున్నారన్నారు. దేశంలోనే వృద్ధులకి, వికలాంగులకి పెన్షన్ పథకాన్ని అమలు చేసిన తొలి ముఖ్యమంత్రిగా ఆయన నిలిచారన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన దామోదరం సంజీవయ్య ఆశయాల సాధన కోసం తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్స్ ఇండియా మిషన్, దళిత సంఘాల నాయకులు పురుషోత్తం రాంబాబు, పెయ్యల చంటి, నేతల అప్పారావు, కొత్తూరు సత్యన్నారాయణ, సాకేటి నాయుడు, నందేసు, సూర్యనారాయణ, ఉదయ్, ఈశ్వరరావు, అబ్బాస్, తేజ, తాలాడ శేఖర్, బుడమూరు రామారావు, సీర రాజేశ్వరి, హారతి, తదితరులు పాల్గొన్నారు.

బాలికల పాఠశాల సంకల్పం నెరవేరనుంది : ఉప విద్యా శాఖాధికారి విలియమ్స్

విశాలాంధ్ర - టెక్కలి/కోటబొమ్మాళి : ఏ సదుద్దేశంతో కోటబొమ్మాళి లో బాలికల బడి ప్రారంభించబడిందో ఆ సంకల్పం నేడు నెరవేర బోతుందని టెక్కలి ఉప విద్యా శాఖాధికారి పి విలియమ్స్ పేర్కొన్నారు. బుధవారం నాడు కోటబొమ్మాళి బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు జరిగిన సత్కార కార్య క్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ పాఠశాల నందు పదవ తరగతి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత పొందిన విద్యార్థిని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రుల సమక్షంలో బహుమతి నందు కోబోతుందని తెలియజేశారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఉంటూ 577 మార్కులు సాధించి నందుకు గాను ఆ విద్యార్థినికి ఈ సువర్ణ అవకాశం దక్కనుందని ఆయన పేర్కొన్నారు. ఈ పాఠశాలలో మంచి బోధకులతో పాటు మంచి వసతి సౌకర్యా లున్నాయని ఇక్కడ విద్యార్థినులు మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతున్నారు కనుక అత్యధిక స్థాయిలో తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఈ పాఠశాలలో చేర్పించి వారిని ప్రయోజకులు చేయాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్స రానికి ఈ పాఠశాల పలు అభివృద్ధి కార్యక్రమాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ద బడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ ప్రత్యేకంగా ఈ బాలికల పాఠశాల ఏర్పాటుకు తన సొంత స్థలాన్నిచ్చి విశేష కృషి చేసిన స్థలదాత బోయిన గోవిందరాజును ఈ సందర్భంగా ఆయన ప్రశంసలతో ముంచెత్తారు. ఈ పాఠశాల నందు పదవ తరగతి పరీక్షల్లో 500 పైబడి మార్కులు సాధించిన 14 మంది విద్యార్థినులకు స్థలదాత గోవిందరాజు నగదు, జ్ఞాపిక, ప్రశంస పత్రాలతో సత్కరించారు. 577 మార్కులతో ప్రథమ స్థానంలో డి మణెమ్మ, 552 మార్కులతో ద్వితీయ స్థానంలో బి వాగ్దేవి, 545 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచిన వి.సమీరలను పలువురు అభినందించారు. స్థానిక హెచ్ఎం చిలుకూరి రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థల దాత గోవింద రాజు మాట్లాడుతూ ఇక్కడ బాలికలకి ప్రత్యేక పాఠశాల వుండాలనే తన దృఢ సంకల్పాన్ని సాకారం చేసిన నాటి దివంగత కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు సహాయ సహకారాలని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు ప్రోత్సాహంతో ఇది మరింత అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని ఆశా భావం వ్యక్తం చేసారు. ఈ పరిసర ప్రాంతాల తల్లి దండ్రులు తమ ఆడపిల్లలను ఈ పాఠ శాలలో చేర్పించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు కల్లి లక్ష్మణరెడ్డి, మాజీ సర్పంచులు కమ్మకట్టు అప్పలరాజురెడ్డి, దేవాది సింహాద్రమ్మ, మాజీ వైస్ ఎంపీపీ నాగయ్య రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ జీరు గణేష్, కోరాడ గోవిందరావు, తంగుడు కృష్ణస్వామిల తో పాటు పలువురు గ్రామ పెద్దలు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE AT SRIKAKULAM

IA No.132/2025 in OS No.18/2025

Between :
Dr.**Juttu Simhachalam**......
Petitioner/Plaintiff

And
B.**Venkata Ramana Murthy** and another.....
Respondents/Defendants

To
R2.**Sunna Narayana Rao** son of late Atchutha Rao, 51 Years, D.No.02-05-270/10, Podugu Narayanamma Colony, Srikakulam Town and District.

NOTICE

Take notice that the above Petitioner/plaintiff filed the above petition and suit against the respondents/defendants and the honourable court posted the matter on 17-06-2025 for your appearance. Hence you are advised to appear on 17-06-2025 at 10.30 AM before the honourable court either in person or thorough lawyer failing which the court will be decided the petition and suit ex parte in your absence.

(By order of the honourable court)

D.Pardha Saradhi, Advocate MA,LLM
SF-1, Lalithaditya Enclave,
Near Ten Duplex Housess
Arasavalli, Srikakulam-532001
Cell : 9440417374

శిర్డిసాయి ఆలయంలో వేడుకగా ప్రతిష్ఠాపన మహోత్సవాలు

విశాలాంధ్ర-నందిగాం: మండలం దిమ్మిడిజోల గ్రామంలో నూతనంగా నిర్మించి షిర్డిసాయి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, వేదమంత్రోచ్చారణ తదితర పూజలను చేపట్టారు. అనంతరం బాబా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

ఒరియా మైనారిటీలకు అన్యాయం

విశాలాంధ్ర-కవిటి: ఎస్సీ వర్గీకరణలో ఒడియా మైనార్టీ కులాలకు అన్యాయం జరిగిందని, ఎస్సీ వర్గీకరణ గ్రూప్ 1లో రెల్లి, పైడి, దండాసి, హడ్డి, పనో మాదవులుగా 12 శాతం ఒడియా మైనార్టీ ఉపకులకు 1 శాతం రిజర్వేషన్ కేటాయించడం అన్యాయమని ఉత్తరాంధ్ర ఒడియా మైనార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ పాడికి ఆయన స్వగ్రామం రాజపురం లో కలిసి విద్యార్థులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా పరంగా డీఎస్సీ మరియు ఇతర స్థానిక ఉద్యోగాల్లో సుప్రీంకోర్టు మరియు ఒఎంసీ కమీషన్ రిపోర్టు ప్రకారం జిల్లా యూనిట్గా రిజర్వేషన్ను పరిగణలోకి తీసుకుని న్యాయం చేయాలని కోరారు. దీనిపై మనకు న్యాయం జరిగే విధంగా పోరాటం చేయాలని కోరారు. జిల్లాలో ఎస్ సీ గ్రూపు1లో ఉన్న 12 ఉపకులలు సుమారుగా 45వేల మంది ఒడియా మైనార్టీలు ఉన్నారని తెలిపారు .వీరి మాతృభాష ఒడియా కావున వీళ్ళు అందరూ ఒడియా మాధ్యమలో చదువుతున్నారని అన్నారు.2025 డీఎస్సిలో పాత రోస్టర్ విధానం పాటించి కొత్త రోస్టర్ విధానం పాటించకోకపోవడం వలన ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న డీఎస్సీ అభ్యర్థులకు ఒక్క పోస్ట్ కూడా కేటాయించడంలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒడియా మైనార్టీ ఎస్.సీ కుల అధ్యక్షుడు ఎన్. రవి కుమార్, ప్రధాన కార్యదర్శి మురళీ నాయక్ , లావణ్య పాట్టిక, నిరుద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వన్ స్టాప్ సెంటర్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పలాస: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆపదలో ఉన్న మహిళలకు,గృహహింస, అత్యాచారాలు, యాసిడ్ దాడులు, బాలికలపై లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు, మహిళలు బాలికలు కిడ్నాప్, మహిళలపై సైబర్ నేరాలు లాంటి బాధిత మహిళలకు చేయూత అందించేందుకు వన్ స్టాప్ సెంటర్ ను నూతనంగా ప్రారంభించారు. ఈ వన్ స్టాప్ సెంటర్ పోస్టర్ ను గురువారం పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ నడిపేన రామారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంభంగా ఆయన మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్ లో బాధిత మహిళలకు వైద్య సహాయం అందించేందుకు, కౌన్సిలింగ్ నిర్వహించేందుకు, తాత్కాలిక ఆశ్రయం కల్పించేందుకు , రక్షణ , మరియు న్యాయ సహాయం కల్పించేందుకు ఉపకరిస్తోందని అన్నారు . ఈ వన్ స్టాప్ సెంటర్ నుండి ఎవరైనా సహాయం పొందవలసిన వారు టోల్ ఫ్రీ నెంబర్ 181 కు కాల్ చేసి సహాయం పొందవచ్చునని కమిషనర్ తెలిపారు.

కార్యకర్తలకు భరోసా కల్పించడమే టిడిపి ధ్యేయం

ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: తెలుగుదేశం పార్టీలోని కార్యకర్తలకు భరోసా కల్పించా లన్న ఉద్దేశంతో నే సభ్యత్వం పొందిన అందరికీ గుర్తిం పు కార్డులు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గురువా రం మెట్టక్కి వలసకు చెందిన 9, 10, 11 వార్డులలో పలు టిడిపి కార్యకర్తలకు పార్టీ సభ్యత్వం నమోదు చేసు కొన్న కార్యకర్తలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ టిడిపిలో సభ్యత్వ నమోదు తీసుకున్న ప్రతి కార్య కర్తకు రూ 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా సౌక ర్యం కల్పించడం జరిగిందని వివరించారు. ప్రతి కార్య కర్తకు భరోసా కల్పించడమే టిడిపి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రజల కోసం అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని ప్రజలకు వివరిం చారు. టిడిపి కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మూ డు వార్డు ఇంచార్జ్ ఎన్ని శ్రీదేవి, బమ్మిడి రాజేంద్ర, గురుగుబెల్లి మురళి, అన్నెపు కృష్ణ కాంత్, నాగళ్ళ మురళి, బరాటం వైకుంఠరావు, బోనెల అప్పారావు, చౌదాల గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా బాధితుల కోసం రక్తదానం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: వరల్డ్ రెడ్ క్రాస్, వరల్డ్ తలసేమియా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు రక్తదానం చేశారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలు (చిలకపాలెం), స్కై వ్యవసాయ కళాశాల (ఎస్ఎస్ఆర్ పురం)కు చెందిన విద్యార్థులు శ్రీకాకుళం అనురాగ నిలయంలో గురువారం రక్తదానం నిర్వహించారు. తలసేమియా బాధితులకు రక్తదానం చేయడం ద్వారా కొంత సాయం అందుతుందని రక్తదాతలు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ట్రైనీ కలెక్టర్ పృధ్వీరాజ్కుమార్, రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, శివానీ, వ్యవసాయ కళాశాలల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం నేడు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: 11 కేవీ ఎచ్చెర్ల, 11 కేవీ ఎస్ఎస్ఆర్పురం, 33/11కేవీ ఎచ్చెర్ల సబ్స్టేషన్ పరిధిలో శుక్రవారం చెట్ల కొమ్మలు తొలగింపునకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉంటుందని ఈఈ పైడి యోగేశ్వరరావు తెలిపారు. ఎచ్చెర్ల, ఎస్ఎస్ ఆర్ పురం, చినరావుపల్లి, జరజాం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. వినియోగదారులు సహకరిం చాలన్నారు.

అల్లినగరంలో చిత్ర లేఖనం పోటీలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మండలం అల్లినగరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా గురువారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయుడు లోకనాథం శంకర్ ప్రకాష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి శి క్షణా శిబిరం నిర్వహించి పోటీలు నిర్వహించారు. లోకనాథం ఆర్ట్ గ్యాలరీ తరపున బహుమతులను అందజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్థసారధి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్యాంకరుతో నీటిని సరఫరా.. సర్పంచి ఉదారత

విశాలాంధ్ర-నందిగాం: మండలం ప్రతాపవిశ్వనాథపురం పంచాయతీ సర్పంచి కోనారి రాజేశ్వరి తమ ఉదారతను చాటుకున్నారు. అదే పంచాయతీలో ఉన్న గ్రామం ఎస్సీ వీధి వాసులు తాగు నీటికి ఇక్కట్లు ఎదుర్కొంటుండడంతో గత నెల రోజుల నుంచి తమ సొంత నిధులతో మంచి నీరు ట్యాంకర్లతో సరపరా చేస్తున్నారు.

20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సమ్మె పోస్టర్ విడుదల చేస్తున్న ఎల్ఐసి ఉద్యోగులు

విశాలాంధ్ర-నరసన్నపేట: ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బ్రాంచ్ కమిటీ అధ్యక్షులు, ఆర్.సురేష్‌బాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సమ్మెలో అసోసియేషన్‌కు చెందిన ఎల్.ఐ.సి ఉద్యోగులు అందరూ పాల్గొంటారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మకానికి, ఎల్ఐసిలో ప్రభుత్వ వాటాల అమ్మకానికి, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సమ్మె జరుగుతుందని అన్నారు. ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ ఎత్తివేయాలని, 3,4తరగతుల ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, కొత్త పెన్షన్ పథకం రద్దు చేసి, ఉద్యోగులందరికీ పాత పెన్షన్ పథకం అమలు చేయాలని కనీస వేతనం రూ.26,000అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాక ఔట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలని, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లోని సంఘటిత, అసంఘటిత కార్మికులు, ఉద్యోగులు, ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న కార్మికులు పాల్గొంటారని, అందుకే ఈ సమ్మెను ప్రజలందరూ బలపరచాలని కోరారు. ఈ మేరకు స్థానిక ఎల్ఐసి కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజనం సమయంలో సమ్మె పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.మాధవరావు, డి.బి.శ్రీనివాసరావు, ఎల్.శ్రీనిధి, బి.ఉమామహేశ్వరీ, ఎల్.పార్థసారధి, రెడ్డి చిరంజీవి, అనిల్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసు కుంటున్న కేంద్రమంత్రి, ఎమ్మెల్యే ఎంజిఆర్

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో గలపాతపట్నం శాసనసభ్యులు నూతన కార్యాలయంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మరియు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే మామిడి గోవిందా రావు మాట్లాడు చూ నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం అయ్యే దిశగా అధికారులు సమస్య లను పరిష్కారం చూపాలని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జె.సి ఫర్మన్ అహమద్ ఖాన్, ఆర్.డి.ఓ యం.క్రిష్ణమూర్తి, డ్వామా పీడి బి.సుధాకర్ వీరితో పాటు అధికారులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 41 మంది ఎంపిక

విశాలాంధ్ర-కవిటి: ఎస్వీజే డిగ్రీ కళాశాల ఆవరణంలో గురువారం నిర్వహించిన జాబ్ మేళాలో 41 మంది ఎంపికైనట్లు కళాశాల మేనేజ్మెంటు బి.వి.వి.ప్రసాదరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించిన ఈ మేళాలో పేరుపొందిన కంపెనీలు జోస్ట్ మరియు హానర్ ల్యాబ్ లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇందులో 62 మంది నిరుద్యోగులు పాల్గొననగా వారందరికీ ముఖాముఖీ నిర్వహించగా అందులో 41 మంది ఎంపికయ్యారు. ఇందులో ఎస్వీజే సిబ్బంది, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయంలో వార్షికోత్సవ పూజలు

అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-ఆమదాలవలస: పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఎనిమిదవ వార్షికోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్ భక్తులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా అన్న ప్రసాద వితరణ గావించారు. పట్టణ ప్రముఖులు అయ్యప్ప గురు స్వాములు భక్తులు లో పాల్గొని ఎనిమిదవ వార్షికోత్సవాన్ని నిర్వహించుకున్నారు.

తీరనున్న పశువుల దాహం

నీటి తొట్టిని ప్రారంభిస్తున్న చిన్నబాబు

విశాలాంధ్ర-కవిటి: నీటి తొట్లతో పశువుల దాహం తీరుతుందని కలింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన్నబాబు అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని బల్లిపుట్టుగ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో నిర్మించిన నీటి తొట్టిని ఆయన ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతో ప్రతీ పథకం అమలవుతుందని దీంతో ప్రజలు ఆనందంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంటు భాష, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ఎం దివ్య, సిబ్బంది, కూటమి నాయకులు పండు, జనార్ధన, అశోక్, పాపారావు,రుద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని సందర్శించిన గ్రంథాలయ కార్యదర్శి

విశాలాంధ్ర-నందిగాం: స్థానిక శాఖా గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార రాజు గురువారం సందర్శించారు. వేసవి విజ్ఞాన శిబిరాల వివరాలను గ్రంథ పాలకులకు సత్తారు ఉదయకిరణ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు డెప్యూటీ లైబ్రేరియన్ శంకరరావు ఉన్నారు.

వేతన ఒప్పందంపై సమ్మెకు సిద్ధమైన కార్మిక సంఘాలు

విశాలాంధ్ర-పలాస: జీడి పరిశ్రమల యాజమాన్యం, లేబర్ యూనియన్ నాయకులు మధ్య పలుమార్లు చర్చలు జరిగిన సఫాలికృతం కాకపోవడంతో కార్మిక సంఘాలు సమ్మెకు సిద్ధమయ్యా రు. 16 మే 2023 నుండి 16-5-2025 వరకు ఉభయ సంఘాలు లేబర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి సభ్యులు క్యాజు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి సభ్యులు 16మే 2023 న కుదుర్చుకున్న ఒప్పందం వేతనాలు పెంపుదలతో కుదుర్చుకున్న ఒప్పందం మే 16న ముగియనుంది. 2025 నుండి 2027 మే 16 వరకు కొత్త ఒడంబడిక వేతనాల పెంపుదలతో చేసుకొని ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు అటు జీడి పరిశ్రమ యాజమాన్యం, కార్మిక యూనియన్ చర్చించుకునేందుకు సమావేశం జరిగింది . వేతనాల పెంపుదల లేకుండా మరో రెండు సంవత్సరాలు ఉన్న రేట్లకే పనిచేయాలని యాజమాన్యాలు సూచించగా. దానికి కార్మిక ప్రతినిధులు అంగీకరించకపోవడంతో వాయిదా పడడం జరిగింది. కాగా 16 తేది లోపల సంప్రదింపులు జరిపి వేతనాలు పెంపుదల చేయని పక్షంలో మే 16 రాత్రి 12 గంటల నుండి జీడి పరిశ్రమలలో అన్ని రంగాలలో పనిచేసే కార్మికులు ముకుమ్మడిగా పనులు నిలుపుదల చేసి సమ్మె చేపట్టే పరిస్థితి దాపురించింది. ఈ విషయంపై పలాస నియోజకవర్గం ఎమ్మెల్యే శిరీష, డి సి ఎల్, ఏసీఎల్ కు ఫిర్యాదులు రూపంలో తెలియజేసారు. ఈ విషయంపై కలుగజేసుకుని కార్మికులకు తగున్యాయం చేయాలని కోరారు.

సాగునీటి చెరువులు అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సాగునీటి చెరువులు అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. గురువారం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 1.65 కోట్లతో జరగనున్న 25 పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సమస్యలు పట్ల చిత్తశుద్ధితో పని చేస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే వంశధార శివారు భూములకు సాగునీరు అందించామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో చుక్క నీటికి నోచుకోని రైతులు పడిన సాగునీటి కష్టాలు చూసారు అన్నారు. సాగునీటి పై మంగళవారం కబుర్లు చెబుతూ గత పాలకులు కాలం గడిపేసారని విమర్శించారు. వంశధార పరిధిలోని సాగునీటి చెరువులు నుండి వృథా నీటిని అరికట్టి ప్రతి నీటి బొట్టు వినియోగం లోకి తీసుకొని రావాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. అందులో భాగ ంగా మదుములు, చట్టాలు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ అధ్యక్షుడు సూరాడ మోహనరావు, వంశధార డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ గొనప నిరంజన్, టీడీపీ నాయకులు దుంపల వల్లభరావు, దువ్వాడ జయరాం చౌదరి, ఉప్పాడ కృష్ణారావు, దువ్వాడ అప్పారావు, ఎ. ఉమామహేశ్వరరావు, కణితి సురేష్, పోతనపల్లి సాంబమూర్తి, టి. గోపాలరావు, బమ్మిడి లక్ష్మీపతి, కోనారి కిరణ్ కుమార్, వంక రామారావు, వంశధార ఈఈ శేఖరరావు, ఎంపీడీవో ఎన్. రమేష్ నాయుడు, ఎపిఓ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చదువుకు వయస్సు అడ్డు కాదు...

71 ఏళ్లలో హోమియో వైద్యుడు ప్రతిభ

విశాలాంధ్ర-కవిటి: కవిటికి చెందిన విశ్రాంత హెూమియో వైద్యుడు డాక్టర్ జ్ఞానానందం 71 ఏళ్ల వయస్సులో కూడా తన ప్రతిభను నిరూపించుకున్నాడు. సాంస్కృతిక భారతి రెండేళ్ల కోర్సు ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ప్రథమ శ్రేణి సాధిస్తూ చదువుకు వయస్సు అడ్డురాదని అతని సంకల్పతంతో నిరూపించుకున్నాడు. ఒకవైపు వైద్యుడిగా నిత్యం సేవలందిస్తూనే ఒకవైపు చదువుపై దృష్టి పెట్టారు. కవిటి గ్రామంలో కరణంగా మంచి పేరు సంపాదించిన బందరు. మోహనరావు పుత్రుడు ప్రముఖ హెూమియో వైద్యుడు డాక్టర్ బి. జ్ఞానానంద్ ప్రస్తుతం విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం కవిటి వచ్చిన ఆయన భవిష్యత్తులో ఇక్కడే ఉండి నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిన్నాన్న విశ్రాంత హెడ్ మాస్టర్ బి. ఉమామహేశ్వరరావు,కవిటి గ్రామానికి చెందిన ప్రముఖులు ఆరంగి. రాజు, బి. చిట్టిబాబు, డి. నారాయణ, కె. కుమారస్వామి, తారకేశం, నరసింహమూర్తి, తులసీదాన్ తదితరులు అభినందించారు.

వడదెబ్బతో ఉపాధి హామీ మహిళా మృతి

విశాలాంధ్ర-టెక్కలి: వడదెబ్బతో ఓ ఉపాధి హామీ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని రావివలస గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రావివలస గ్రామంలో ప్రతి రోజులాగే ఉపాధి హామీ కూలీ మహిళా పార్వతి పనికి వెళ్ళింది. అయితే కొంత సమయం తరువాత పనిచేస్తూ ఒక్కసారిగా కుప్పకూలినట్లు అక్కడ స్థానిక ఉపాధి హామీ కూలీలు చెబుతున్నారు. పనిచేస్తుండగా అస్వస్థతకు గురికావడంతో గ్రామస్తులు చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వెంటనే కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకున్నారు. కొంత సమయం తర్వాత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. అయితే ఆమె ఆరోగ్యం అంతా బాగుందని, ఎండకి వడదెబ్బ తగిలి మృతి చెందిందని తన కుమారుడు జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి అనపాన. జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రతిరోజు గ్రామంలో ఉత్సాహంగా తిరిగిన మహిళ ఒక్కసారిగా మృతి చెందడం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

యువత పారిశ్రామిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

పారిశ్రామికవాడకు శంకుస్థాపనలో ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: విద్యాధికులైన యువత ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, ప్రతి పరిశ్రమ దారుడు పరిశ్రమలు స్థాపించి కనీసం 500 మందికి ఉద్యోగాలు కల్పించే దిశగా అడుగులు వేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. గురువారం పలాస మండలం రామకృష్ణాపురం గ్రామం వద్ద రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎంఎస్ఎంఈ పార్క్ -4 కు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇటువంటి పార్కులు ఏర్పాటు చేసి కొత్త పరిశ్రమలు నెలకొల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రామకృష్ణాపురం వద్ద 60.84 ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు స్థల కొరత తీరుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. 76 యూనిట్లు స్థాపించడానికి ఇక్కడ వెయ్యి చదరపు మీటర్ల చొప్పున స్థలాలు కేటాయించారని, పరిశ్రమలు వెంటనే స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి వ్యాపారవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాదరక్షలు, అల్లిన వస్తువులు, చేనేత వస్త్రాలు, తోలు వస్తువులు, రెడీమేడ్ దుస్తులు, జనరల్ ఇంజనీరింగ్, కాగితపు ఉత్పత్తులు, రూఫింగ్ సీట్లు, వంటగది పరికరాలు, నూనె మరియు పిండి మిల్లులు, ప్యాకేజింగ్ యూనిట్లు, ఊరగాయలు, జామ్ లు, మిల్లెట్ ప్రాసెసింగ్ వంటి ఆహార ప్రాసెసింగ్ తయారీ యూనిట్లు ఏర్పాటుచేసి పలాస ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఏపీఐఐసీ డెప్యూటీ జనరల్ మేనేజర్ జయబాబు మాట్లాడుతూ ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించి ఫ్లాట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇందులో మధ్యవర్తిత్వం వహించడానికి ఎటువంటి అవకాశం ఉండదని, నేరుగా రాష్ట్ర పరిశ్రమల శాఖ ద్వారా ఫ్లాట్లు కేటాయిస్తారని స్పష్టం చేసారు. వ్యాపారుల సంఘం అధ్యక్షులు మల్లా శ్రీనివాసరావు, మల్లా రామేశ్వరరావు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శాసనపురి మురళీకృష్ణ లు మాట్లాడుతూ కొత్త పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామికవాడ ఎంతో వినియోగపడుతుందన్నారు. ఎంతో మంది వ్యాపారులకు స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ పార్కును మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ స్థలాల ధరలు ఎక్కువగా ఉన్నాయని, దీన్ని తగ్గించి వ్యాపారులకు వెసులుబాటు కల్పించాలని కోరారు. పలాస ఆర్డీఓ జి.వెంకటేష్ మాట్లాడుతు జిల్లాలో ఎక్కడా లేని విధంగా పలాస నియోజకవర్గంలో పారిశ్రామికవాడలకు స్థలాలు కేటాయించడం జరిగిందని, దీన్ని అంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు లోడగల కామేశ్వరరావు యాదవ్, గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, టంకాల రవిశంకర్ గుప్తా,విఠల్, దువ్వాడ శ్రీకాంత్, మల్లిపెద్ది చిన్ని సప్ప నవీన్, దడియాల నర్సింహులు, పోలాకి పాపారావు, కొత్తకోట తిరుమల రావు, దొక్కరి శంకర్, కుత్తుమ లక్ష్మణరావు, తాళాసు శ్రీను, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర ఈ బాలకృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

అంతకు ముందు ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావంగా పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో టిడిపి శ్రేణులు, జీడి వ్యాపారులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. భారతీయులపై జరిగిన దాడికి వ్యతిరేకంగా ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయానికి గర్వపడుతున్నామని భారతదేశపు ఆర్మీకి సెల్యూట్ చేస్తున్నామన్నారు.

ఆపరేషన్ సింధూర విజయవంతంతో టిడిపి శ్రేణుల ర్యాలీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి/ కోటబొమ్మాళి : పవాల్గాం ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా "ఆపరేషన్ సింధూర "పేరుతో పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలను భారత సైన్యం మెరుపు దాడులు చేసినందుకు గాను, భారత సాయుధ దళాలకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గురువారం సాయంత్రం ఎన్టీఆర్ పార్కు నుంచి బయలుదేరి మెయిన్ రోడ్ లో భారతీయులకు జై అంటూ నినాదాలు చేశారు. భారతదేశం సైనికులకు అభినందనలు తెలియజేసారు. రాష్ట్ర కళింగవైశ్య అధ్యక్షులు బోయిన గోవిందరాజు,మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి కామేశ్వర రావు, మాజీ ఎంపీపీ తర్ర. రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కర్రి.అప్పారావు లు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోట బొమ్మలి టౌన్ ప్రెసిడెంట్ కోరాడ. పెద్ద గోవింద్, దేవాది సింహాద్రమ్మ, అన్నపూర్ణమ్మ, ఎంపీటీసీ సింహాచలం, పొలిటికల్ పిప లాడి.శ్రీనివాసరావు సింహాచలం, గుండి.లక్ష్మణరావు, లాడి.దాలప్పన్న, ఎస్ రామ్ కుమార్, కోరాడ. చిన్న గోవింద్, శాసుమతి.ఆనంద్ రావు, కోట.సంతోష్, అప్పలరాజు పాల్గొన్నారు.